www.siddipetpower.com
# సిద్దిపేట పవర్
SIDDIPET POWER
TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి: 01 | సంచిక: 45 | హైదరాబాద్ | శనివారం | 03-05-2025 | పేజీలు: 04 | వెల 2/-

## షాద్‌నగర్ కోర్టుకు అఘోరీ శ్రీనివాస్..



**షాద్‌నగర్, మే 02(సిద్దిపేట పవర్ ):**సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశ పెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశ పెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశ పెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకు

## చర్చలకు సిద్ధమన్న తెలంగాణ
# ఆర్టీసీ జేఏసీ..

- మే 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ
- మే డే సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెపై మాట్లాడిన సీఎం
- సమ్మె వెళ్లొద్దని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- సమ్మెతో ఆర్టీసీ నష్టపోతుందన్న సీఎం రేవంత్
- సీఎం మాటలపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ జేఏసీ



2

## భౌగోళిక తెలంగాణ సాధించాం.. కానీ
# సామాజిక తెలంగాణ మాత్రం ఇంకా సాధించాల్సిందే

- రైతులకు సాయం..
- కార్మికులని మరిచిపోయారు
- వికారాబాద్-రంగారెడ్డి
- సామాజిక అసమానతకు నిదర్శనం
- సామాజిక తెలంగాణ కోసం
- మరో పోరాటం అవసరం: కవిత


2

## పాలమూరు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది..

- పాలమూరు రంగారెడ్డి పనులపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- రాజకీయ కక్షతో ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలు
- రైతులకు నష్టం, రాష్ట్రానికి అన్యాయం : నిరంజన్ రెడ్డి


2

## అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి కేసీఆర్..

- ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా గచ్చిబౌలికి కేసీఆర్
- అక్కడి కాన్సులేట్ కార్యాలయానికి చేరుకున్న కేసీఆర్
- కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి


2

## గొర్రెల స్కాం కేసులో కీలక మలుపు.

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మొయినుద్దీన్ అరెస్ట్
- రూ.1200 కోట్ల గొర్రెల స్కాం కీలక మలుపు
- ఏ1 నిందితుడిని బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయానికి తరలింపు



2

## అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి కేసీఆర్..

ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా గచ్చిబౌలికి కేసీఆర్

అక్కడి కాన్సులేట్ కార్యాలయానికి చేరుకున్న కేసీఆర్

కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి



**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్):** గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి మాజీ సీఎం కేసీఆర్ చేరుకున్నారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్పోర్ట్ రెన్యువల్ కి సంబంధించిన లీగల్ టీమ్ సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్నారు.. కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు..

ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే. పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయనతో ఉన్న డిప్లమాటిక్ పాస్ పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్ పోర్ట్ ను తీసుకునేందుకు సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నందిని నివాసానికి బయలుదేరారు. తాజాగా మరోసారి గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు.

# చర్చలకు సిద్ధమన్న తెలంగాణ ఆర్టీసీ జేఏసీ..

మే 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ

మే డే సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెపై మాట్లాడిన సీఎం

సమ్మె వెళ్లొద్దని కోరిన సీఎం రేవంత్ రెడ్డి

సమ్మెతో ఆర్టీసీ నష్టపోతుందన్న సీఎం రేవంత్

సీఎం మాటలపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ జేఏసీ

**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్):** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ నిరవధిక సమ్మెకు మే 7వ తేదీ నుంచి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో, ప్రభుత్వం తో చర్చలకు సిద్ధమని ప్రకటించింది. మే డే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటామని, వారితో చర్చలకు సిద్ధమని తెలిపారు. సమ్మెకు వెళ్లకుండా సమస్యల పరిష్కారం కోసం సంయమనం పాటించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సమ్మె వల్ల సంస్థకు నష్టం జరుగుతుందని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో కొన్ని నిర్ణయాలు తాత్కాలికంగా తీసుకోలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడిలో పడిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ అంశంపై ఆర్టీసీ జేఏసీ స్పందిస్తూ.. ముఖ్యమంత్రి తమ సమస్యలను గుర్తించడాన్ని సానుకూలంగా స్వీకరిస్తున్నామని, త్వరితగతిన పరిష్కారం కోసం చర్చలకు సిద్ధమని తెలిపింది. ఉద్యోగులు గత కొన్నిమాసాలుగా తమ సమస్యలపై నిరసన తెలుపుతూనే ఉన్నారు. ముఖ్యంగా 2021 పీఆర్సీ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్లతో ఉద్యోగులు ముందుకొచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వంతో జేఏసీ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సమ్మెను నివారించే అవకాశం ఉంది!



## పాలమూరు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది..

పాలమూరు రంగారెడ్డి పనులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

రాజకీయ కక్షతో ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలు

రైతులకు నష్టం, రాష్ట్రానికి అన్యాయం : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్ ):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై ప్రత్యేకంగా మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం మాతృద్రోహం కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టెడు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆ కాంట్రాక్టును ప్రారంభించకపోవడానికి అక్కడి రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందేమో అనిపిస్తోందని అన్నారు. ప్రాజెక్టు కోసం 27,000 ఎకరాల భూసేకరణ జరగగా, కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలివున్నాయని తెలిపారు. ప్రజలకు పాలమూరు ప్రయోజనాలు త్వరగా అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. డిండి పనులను హడావిడిగా ప్రారంభించడం అనవసరం. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును నీటి పారుదల శాఖ మంత్రి ఎందుకు సమీక్షించడం లేదని నిలదీశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టాల్సిన సమయంలో, జూరాల నుంచి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టడం అనేది కక్షసాధింపు చర్య అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జూరాలలో నీరు వదులుకోవడం వల్ల ప్రాజెక్టు డిజైన్ ప్రమాదంలో పడుతుందని, అల్మట్టిలో నీళ్లు నిలుపుకునే అవకాశం తక్కువ అని అన్నారు.



# భౌగోళిక తెలంగాణ సాధించాం.. కానీ సామాజిక తెలంగాణ మాత్రం ఇంకా సాధించాల్సిందే

**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్):** తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పడినా.. సామాజికంగా సమానత్వం ఇంకా రాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. గురువారం మే డే సందర్భంగా ఆమె నివాసంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. రైతుబంధు కింద భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సాయం అందుతోందని, కానీ భూమిలేని కార్మికుల విషయానికి వస్తే ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆమె స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ.8 లక్షలు అయితే, అందుకు పక్కనే ఉన్న వికారాబాద్‌లో అది కేవలం రూ.1.58 లక్షలు మాత్రమే. ఇది తీవ్రమైన సామాజిక వ్యత్యాసానికి నిదర్శనమని ఆమె అన్నారు.



ఈ నేపథ్యంలో అసమానతలు తొలగించేందుకు సమాజం మరో ఉద్యమం దిశగా సాగాలని ఆమె పిలుపునిచ్చారు. రేపటి తెలంగాణలో ఎవరికైనా - భూమి ఉన్నా లేకున్నా, రైతైనా కార్మికుడైనా - ప్రభుత్వం భరోసాగా నిలవాలని ఆకాంక్షించారు. అందుకే మే డే స్ఫూర్తిని పునఃస్మరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్మికుల హక్కుల కోసం మే 20న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెకు 'జాగృతి' పూర్తిగా మద్దతుగా ఉంటుందని ఆమె తెలిపారు. తెలంగాణ ఉద్యమం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని, అలాగే సామాజిక సమానత్వం కోసం కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలన్నారు.

## ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకరాకూడదు

**జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

**జనంతోడు సిద్దిపేట మే 2:** ఈ నెల 4 న జిల్లాలో నిర్వహించే యూజీ నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. యూజీ నీట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్ / పాన్ కార్డ్ తదితర ఏదేని ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొని రావాలని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 883 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను సమకూర్చడం జరిగిందని ఆర్టీసీ బస్సులను కూడా విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు.



## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. ఎందుకంటే..?

సీడబ్ల్యూసీ మీటింగ్ కోసం ఢిల్లీకి సీఎం రేవంత్

పహల్గామ్ దాడిపై కాంగ్రెస్ స్పష్టమైన ప్రకటనకు ఆసక్తి

జనగణన, పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్రాభిప్రాయం వెల్లడి

**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్):** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాల మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశం ఇవాళ న్యూఢిల్లీలో జరుగుతుంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి, దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన జనగణన అంశాలపై ఈ భేటీలో చర్చలు జరుగనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు సమావేశానికి హాజరవుతారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా హాజరయ్యేలా పార్టీ హైకమాండ్ సూచనలు ఇచ్చింది.

ఈ నేపథ్యంలో, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. భేటీలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలు, కేంద్రం వద్ద పెండింగ్‌లో



ఉన్న ప్రాజెక్టులు, రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై మాట్లాడనున్నారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశం పార్టీకి వ్యూహాత్మక దిశను ఇవ్వనుంది. పహల్గామ్ దాడిపై కేంద్రం స్పందనపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టంగా చెబుతుందని తెలుస్తోంది. భద్రతా పరిస్థితులపై పార్టీ దృష్టిని తెలియజేయనుంది.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల భేటీ

**హైదరాబాద్ మే 02(సిద్దిపేట పవర్):** గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టానికి ఆమోద ముద్ర వేసిన గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని.. బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి చరిత్ర సృష్టించిందన్నారు కాంగ్రెస్ నేతలు. ఎన్నడూ కుల గణన గురించి ఆలోచించని బీజేపీ నేతలు,.. తెలంగాణను మోడల్‌గా తీసుకుని కేంద్రం కులగణన చేపడుతుంటే జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారంటూ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి ప్రామాణికంగా స్పష్టమైన లెక్కల్ని వెల్లడించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరెన్ని మాట్లాడినా... కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణన, కులగణన చేపడుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.






# దాడి చేసిన వ్యక్తుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి!!

**చేర్యాల సిద్దిపేట పవర్ న్యూస్; 02 మే:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో బేడ బుడగ జంగాల కులానికి సంబంధించిన ఊపిరి అజయ్ అనే వ్యక్తిపై ఆర్ఎస్ఎస్ బిజెపి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలను చట్టరితే శిక్షించాలి సభ్యసమాజం తొలగించుకునేలా నగ్నంగా ఊరేగిస్తూ తాళ్లతో కట్టేసి కర్రలతో కొట్టడాన్ని దళిత ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి, అజయ్ పై దాడి చేసిన వ్యక్తుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని దళిత ప్రజా సంఘాలు చేర్యాల సిఐ కలిసి విన్నవించడం జరిగింది






# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేట;** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన కులగణన పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు అనుసరిస్తూ ఉంది అని సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలకు 150 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కుల గణన సర్వే పై బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా హేళన చేశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అందరూ స్వాగతిస్తున్నారు అని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతున్నందుకు కులగనన చేసినందుకు రాహుల్ గాంధీ గారు కితాబు నివ్వడం ఆనందంగా ఉంది అని అన్నారు. రాహుల్ గాంధీ గారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగణన చేయడం అద్భుతం అని ఇంత మంచి కార్యక్రమం చేసినందుకు దేశంలోని ప్రజలు ఆయనను దీవించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉంటారు అని అన్నారు. మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలి అని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రేవంత్ రెడ్డి గారు చేసి చూపించారు అని అన్నారు. దేశంలోనే అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని అన్నారు. దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ గారిని ఆశీర్వదించాలి అని కోరారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కుల గణన సాధించడంలో ముందు ఉందని ప్రకటించినందుకు రాహుల్ గాంధీ గారి ఫ్లెక్సీ కి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు మార్గ సతీష్ గౌడ్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ అయ్యావుల ఎల్లం షాబుద్దీన్ సంతోష కలిముద్దీన్ గోపికృష్ణ వహాబ్ రషీద్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# హబ్సిపూర్లో ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాల జాతర ఉత్సవాలు

**దుబ్బాక,సిద్దిపేట పవర్ న్యూస్; 02 మే:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ బోనాల ఉత్సవ కార్యక్రమం నాలుగో వార్షికోత్సవ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మహిళలు అంగరంగ వైభవంగా బైండ్ల పోతారాజులతో కలిసి బోనాలను ఊరేగింపుగా డప్పు చప్పులతో బోనాలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల ఒక్క సారీ బోనాల ఉత్సవాలు భాగంగా పాడిపంట సల్లగా ఉండాలని వారి కుటుంబాలు వారు సుఖసంతోషాలతోని ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పెద్దలు,సభ్యులు,బూరుగుల భూమయ్యశోభారాణి, చేతన్ పరశురాములు,అభి,బంధువులు చంద్రకళ.,నరేందర్ ఆస రాజు,సోనీ,రత్నయ్య వజ్రవ్వ తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన

**హుస్నాబాద్ షీటీమ్ బృందం**

**సిద్దిపేట పవర్ చేర్యాల మే 02** ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి అని హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య అన్నారు.చేర్యాల పట్టణంలో ప్రజలకు మహిళలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/షీటీమ్స్/యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అన్నారు .మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని ,గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు,పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, సిడిపిఓ సూపర్వైజర్ రమ, అంగన్వాడీ టీచర్లు*







# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న సిద్ధిపేట షీటీమ్ బృందం

- **ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి**
- **మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది**
- **సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**
- **అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**సిద్ధిపేట;** ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి సిద్ధిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "రాంపూర్ గ్రామంలో " ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన సిద్దిపేట రూరల్ ఏఎస్ఐ పరమేశ్వరి, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్.



# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 (144) సెక్షన్ అమలు

- **పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు**
- **అడ్మిట్ కార్డులో పొందుపరిచిన నియమ నిబంధనలను అభ్యర్థులు పాటించాలి**
- **పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** నీట్ (యూ.జి) రెండు పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 ఐపీసి) బీఎన్ ఎస్ఎస్ సెక్షన్ను పక్కాగా అమలు చేయాలని సీపీ అనురాధ పోలీసులను అదేశించారు. ఈ నెలన ఆదివారం మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 7 గంటల వరకు వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని, పరీక్ష కేంద్రాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ సిద్దిపేట, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మెదక్ రోడ్ సిద్దిపేట సెంటర్లు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్ష జరిగేలా చూడాలని బయోమెట్రిక్, అభ్యర్థి ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గం. వరకు పరీక్ష సమయం కావున, అభ్యర్థులను ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఈ నిర్ణీత సమయంలో అభ్యర్థులు పరీక్ష కేంద్రంకి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఒక పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్ / పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.



# వేచరేణి లో దళిత యువకులపై దాడి

**దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి**

**సిద్దిపేట పవర్ చేర్యాల మే 2** చేర్యాల మండలం వెచరేణి గ్రామం లో దళిత యువకుని పై దాడి విచక్షణ రహితంగా దాడి చేశారని బాధితులు, గ్రామస్తులు ఆరోపించారు. ఒక దళితుడు ఆంజనేయ స్వామీ గుడి లోపలికి పోయి మొక్కినందుకు మాత్రమే దాడి చేసినట్లు బాధితులు తెలిపారు.మతం పేరిట, దేవుళ్ళ పేరిట హింసకు పాల్పడుతున్న దున్నవులను కఠినంగా శిక్షించాలని కోరారు. దళిత యువకుడికి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:**

సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఉదయం 10 గంటలకి సిద్దిపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ పంపిణీ చేశారు. కాంగ్రెస్ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు కొల్మి బిక్షపతి, బొల్లు నరేష్, నవీన్, మల్లమ్మారి శెంకర్ సమక్షంలో వెల్కటూర్ గ్రామానికి చెందిన కంకటి రాజుకు రూ. 42500, పెయ్యల నవ్యకు రూ. 21000ల చెక్కులను వారికి అందజేశారు. అలాగే నారాయణరావు పేట మండలంలోని పలు గ్రామాల వారికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందించారు.



సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
03.05.2025
శనివారం | హైదరాబాద్

# మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతికి చొరవ చూపాలి

- కేంద్ర ప్రభుత్వానికి మంజీరా రచయితల సంఘం సూచన..

**సిద్దిపేట పవర్ సిద్దిపేట, మే 2** ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్, బస్తర్, అభూజ్ మడ్ తెలంగాణ లోని దండకారణ్యం ప్రాంతాల్లో కొనసాగిస్తున్న మిలిటరీ ఆపరేషన్ ను వెంటనే నిలిపి వేయాలని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు, కవులు, రచయితలు కోరారు..సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు, జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, మరసం ప్రధాన కార్యదర్శి, కవి, రచయిత సిద్దెంకి యాదగిరి, మరసం ఉపాధ్యక్షులు అలాజ్ పూర్ శ్రీనివాస్, మరసం ప్రతినిధులు నందిని భగవాన్ రెడ్డి, తోట అశోక్, మామిండ్ల లక్ష్మా రెడ్డి తదితరులు మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఈ ఆపరేషన్ వల్ల ఛతీస్ ఘడ్ అడవుల్లో నివసిస్తున్న అమాయక ఆదివాసీ, గిరిజన ప్రజలు మారబిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి.. అన్యం.. పుణ్యం ఎరుగని గిరిజనులు, ఆదివాసులు వందల సంఖ్యలో మృతి చెందినట్టు జాతీయ మీడియా లో వార్తలు వస్తున్నాయి. ఇది ఆదివాసుల జీవించే హక్కును కాలరాయడమే అవుతుంది.. వందల సంవత్సరాలుగా ఆదివాసులు అడవుల్లో జీవిస్తూ అక్కడ దొరికే ఆహారాన్ని భూజిస్తూ జీవిస్తున్నారు.. ఆదివారి జీవన శైలి.. విధానం.. ఒకవైపు జీవిస్తూనే మరోవైపు అక్కడి అటవీ సంపదను, ఖనిజ సంపదను, ఐరన్ ను, యు రేనియం ను రక్షిస్తున్నారు..వారివల్లే దేశ సంపద రక్షింపబడుతోంది. అటవీ సంపద పై అక్కడి ఖనిజ సంపాదపై ఆదివాసీ లకు హక్కులు కల్పించి వాటిని తవ్వి తీసే బాధ్యత వారికే పెట్టి వారికి జీవనోపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఆదాని, అంబాని, వేదాంత లాంటి బడా కార్పొరేట్ కంపెనిలకు అటవీ సంపదను అప్పగించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదాన్నుగా నిలిచే వనరులను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనిలకు అప్పగించడం వల్ల దేశ ఖజానాకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది.. దేశ సంపదను ప్రయివేట్ కంపెనీలు అప్పనంగా దోచుకుపోతున్నాయి. అక్కడి అటవీ సంపద తమకే దక్కాలని ఆదివాసులు పోరాటం చేస్తున్నారు.. వారికి మద్దతుగా మావోయిస్టులు పోరాడుతున్నారు.. అనేక ప్రయివేట్ కంపెనిలతో ఎం ఓ యు లు కుదుర్చుకున్న కేంద్ర ప్రభుత్వం తమ సంపద తమకు కావాలని పోరాడుతున్న ఆదివాసుల పై యుద్ధం ప్రకటించింది. గత కాంగ్రెస్ పార్టీ నేతృత్వం లోని యూపీఏ ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరిట ఆదివాసీల పై యుద్ధం ప్రకటించి వందలాది ఆదివాసీలను వారికి మద్దతుగా పోరాడుతున్న మావోయిస్టు పార్టీ నాయకులను హతమార్చింది.. ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకం గా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎం ఓ యు లు కుదుర్చుకున్న కార్పొరేట్ కంపెనీలకు త్వరగా అక్కడి భూములు అప్పగించాలని నిర్ణయించి ఆపరేషన్ "కగార్ " మొదలు పెట్టింది. 2026 లోగా ఛత్తీస్ ఘడ్, బస్తర్, అబుజ్ మడ్ ప్రాంతాల్లో ఆదివాసీలను అక్కడి నుండి పంపించి వేయాలని.. వారికి మద్దతు ఇస్తున్న మావోయిస్టు పార్టీ ని లేకుండా చేయాలని కేంద్ర హోమ్ శాఖ నిర్ణయించి అందుకు తగినట్టుగానే లక్షలాది మంది మిలిటరీ సైనికుల్ని అడవులకు పంపించింది. వేలాదిగా బేస్ క్యాంపులను ఏర్పాటు చేసింది.. దేశ ఆస్థిత్వాన్ని, దేశ భద్రతకు ముప్పుగా పరిణమించే విదేశీ శక్తులపై పోరాడాల్సిన దేశ సైనికుల్ని దేశ సంపదను రక్షించడానికి ప్రయత్నిస్తున్న ఆదివాసీల పైకి, మావోయిస్టు ల పైకి కేంద్ర ప్రభుత్వం ఉసిగోలపుతున్నది.. అప్పటి యూపీఏ ప్రభుత్వం సాగించిన గ్రీన్ హంట్ ఆపరేషన్ అయినా.. ఇప్పటి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ అయినా రెండూ ఒకే లక్ష్యం తో చేస్తున్న ఆపరేషన్ లే.. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదు. మావోయిస్టుల ఏరివేత పేరిట కొనసాగుతున్న ఈ ఆపరేషన్ లో ఇప్పటికే సుమారు 1500 మంది ఆదివాసులు మరణించినట్టు సమాచారం.. ఆదివాసులకు జీవించే హక్కు లేడా.. వారి సంపద పై వారికి హక్కు లేదా..? వారు ఈదేశ పౌరులు అవునా...? కాదా...? వారిని చంపే హక్కు ప్రభుత్వాలకు ఉంటుందా..? దేశ సంపద దేశ పౌరులకు, దేశ ఆదివాసులకు దక్కాలనడం దేశ భక్తి అవుతుందా.? దేశ సంపదను కొంతమంది కార్పొరేట్ శక్తులకు అప్పగించడం దేశ భక్తి అవుతుందా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానం సరైనదేనా.. అనేది ఇప్పుడు దేశం లోని పౌర ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, రచయితలు అడుగుతున్న ప్రశ్న.







# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఏ డా. కవ్వంపల్లి సత్యనారాయణ








**సిద్దిపేట పవర్ సిద్దిపేట, మే 2** స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల దగ్గరికి వెళ్తే బాగుండనే ఉద్దేశంతో ఏలాంటి సమస్యలైనా సరే గ్రామ సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఏవైనా సరే నోట్ చేసుకొని పరిష్కరించడానికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని శ్రీకరం చుట్టారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ యాప్ నీ డౌన్లోడ్ చేసుకుని ఆప్ లో మీ సమస్యను అప్లోడ్ చేస్తే అధికారులకు బదిలీ చేసి సమస్య పరిష్కారం పరిష్కారం అవుతుంది.భూ భారతి చట్టం సాదా బైనామా, రికార్డుల సవరణ, అప్పీల్ వ్యవస్త, మ్యుటేషన్, రికార్డు లా కాపీ లు అందించేయడం చట్టం గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు 14 ఏప్రిల్ 2025 అంబేద్కర్ జయంతి రోజు తీసుకురావడం జరిగింది.5775 మెట్రిక్ టన్నులు 680 పైగా రేషన్ షాపులు సన్నబియ్యం అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు ప్రజాపాలన పెట్టుకున్న దరఖాస్తు లో పెట్టుకుంటే నిరుపేద కుటుంబలకు మొదటి ప్రాధాన్యతో ప్రతి ఒక్క అర్జీ దారులకు అందరికీ న్యాయం చేసేలా పని చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచననాకు రావడానికి రకరకాల కారణాలు ఉన్నాయని రోజు క్యాంప్ ఆఫీస్ కు నేను ఉదయం వాకింగ్ చేసుకుని వచ్చేసరికి 6.30 నేను ఒక రోజు సరే ఇది చూసి వాకింగ్ నుండి వచ్చి స్నానం చేయకుండా జస్ట్ బ్రష్ చేసుకొని కూర్చున్న ఒక గంటలో డిస్పోస్ చేస్తా అని చెప్తే అది రాత్రి ఒంటిగంట అయినా కూడా జనాలు తగ్గలేదు కానీ మరి ఏ విధంగా చేస్తాం తగ్గకుండా వాళ్ళు మల్ల ఇంటికి పోయి మల్ల నెక్స్ట్ డే వచ్చి నెక్స్ట్ డే నేను మధ్యలో ఏదో కార్యక్రమాలు ఉంటే ఆ కార్యక్రమాలు వెళ్లిపోవడం వల్ల ఆ విధంగా రెండు మూడు రోజులు వచ్చినా ఇదేదో బాగాలేదు ఒకరోజు వస్తే 50 రూపాయలు అవుతాయి బెజ్జంకి నుండి క్యాంప్ ఆఫీస్ కి రావడానికి మళ్లీ ఇటు రావడానికి 50, 100 రూపాయలు అంటే మూడు నాలుగు సార్లు వచ్చినారంటే మూడు నాలుగు వందల రూపాయలు ఇన్ని వ్యయ ప్రయాసలకు ఓర్చి వచ్చిన కూడా మరి నేను అక్కడి నుండి అక్కడున్న ఫోన్ చేసి అది సంబంధిత అధికారికి ఫోన్ చేసినప్పుడు అధికారి ఇతర ఇతర పనుల్లో ఉన్నప్పుడు ఎమ్మార్వో గారికి ఒకసారి ఫీల్డ్ ఉంటుంది ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ ఈ విధంగా ఆ రకరకాలుగా వారంలో వాళ్లకు కూడా కార్యక్రమాలు ఉంటున్నాయి ఇవన్నీ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు నేను ఒక్కడినే వాళ్ళ దగ్గరికి వెళ్తే వాళ్ళ సమస్యలన్నీ నాతో ఉన్నటువంటి మండలాధికారులను కూడా తీసుకెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయని నేను భావించి ఈ యొక్క ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రోగ్రామ్ శ్రీకారం చుట్టాను. నాతోపాటు నా కంప్యూటర్ ఉంటుంది నా ప్రింటర్ ఉంటుంది నా దగ్గర పని చేసే సిబ్బంది ఉంటారు వెంటనే సంబంధిత అధికారికి బదిలీ చేస్తాం. ప్లే స్టోర్లో MLA ఆన్ వీల్స్ యాప్ డౌన్లోడ్ అవుతుంది ఆ డౌన్లోడ్ చేసుకున్న దాంట్లో మీ సమస్యను మీ అప్లికేషన్ స్కాన్ తీసి అప్లోడ్ చేయొచ్చు అప్లోడ్ చేస్తే ఆ సమస్య నేను చూసి నేరుగా సంబంధిత అధికారికి పంపించి వాళ్లు కూడా ఏదో ఒక టైంలో చూసి స్పందించి దానికి ఏం చేస్తే బాగుంటుంది మళ్ళీ సాయంత్రం నేను ఒకసారి అడుగుతాను అది వాళ్ళ దగ్గర ఫైల్ అయి ఉంటది ఆయనతోనే మీ సమస్యను గూర్చి. అది ఎంపీడీవో, ఎమ్మార్వో, ఆర్డిఓ, కలెక్టర్ ద్వారా ఎవరు చేయాలనేది అందులో ఉంటది.

డ్రైనేజీ వ్యవస్థ, మన రోడ్ల వ్యవస్థ, లైటింగ్ వ్యవస్థ పారిశుద్ధ్య కార్యక్రమాలు, జంగల్ కటింగ్ ఇవన్నీ కూడా మనం మాటిమాటికి చెప్పేదానికి ఇబ్బంది పడతా ఉంటారు కాబట్టి ప్రతి విషయంలో ఈ నియోజకవర్గ అభివృద్ధి అనుకోండి లేకపోతే నియోజకవర్గం లో ఉన్న సమస్యలు పరిష్కారం గాని ఇవన్నీ చేయడానికి మనం తప్పకుండా ఈ యొక్క ఎమ్మెల్యే అండ్ వీల్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రోగ్రాం మీద మూడు రోజులు ఉంటాను వారంలో ఇంకా నాలుగు రోజులు వివిధ కార్యక్రమాలు పాల్గొంటానని తెలిపారు.అంతరం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ రెండు కులాల మధ్య ఘర్షణకేనా?

**సిద్దిపేట పవర్ సిద్దిపేట, మే 2** షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల సమపంపిణీ (వర్గీకరణ) అంశంపై ఆగస్టు 1, 2024న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినప్పటి నుంచి తెలుగు రాష్ట్రా ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సీలు ఒకే గ్రూపు కాదని, అవి విభిన్న జాతుల సమహారం అని సర్వోన్నత న్యాయస్థానం ఏడుగురు సభ్యుల ధర్మాసనం 'వర్గీకరణ'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన దరిమిలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఏకసభ్య కమిషన్లు నియమించాయి. ఈ నేపథ్యంలో 'వర్గీకరణ' వాదోపవాదాల్లో వాస్తవాలపైన చర్చ జరగాల్సిన అవసరముంది

**ఆర్టికల్ 341 'వర్గీకరణ'కు వ్యతిరేకం!!**

వాస్తవం: ఆర్టికల్ 341 ఎస్సీ జాబితాలో ఒక కులాన్ని చేర్చడాన్నీ, తొలగించడాన్నీ మాత్రమే చెబుతుతుంది. అందులో ఎక్కడా వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్టు పేర్కొనలేదు. కాలానుగుణంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి చట్టం, ఆర్టికల్ సవరించుకునే అవకాశం, అధికారం ఉన్నది. స్వాతంత్ర్య పోరాటకాలంలో దేశంలో ఉన్న సామాజిక స్థితిగతులు వేరు. అంటరాని తన జాతులకు రిజర్వేషన్లు కల్పించడం బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏకైక లక్ష్యం. ఎస్సీలలో అసమానతలపైన బాబాసాహెబ్‌కు స్పష్టమైన అవగాహన ఉంది. కానీ అప్పటి తెల్లదొరలు, నల్లదొరల నుంచి జాతి సంక్షేమం కోసం ఉమ్మడిగా రిజర్వేషన్లు అనుభవించాలన్న ఉద్దేశంతోనే ఆయన ఉప వర్గీకరణ జోలికి వెళ్లలేదు. అందుకే ఆర్టికల్ 341లో తీసివేతలు, కూడికలు మాత్రమే పొందుపరిచారు. అయినా రిజర్వేషన్లు తొలుత పదేళ్లకే ఉద్దేశించారు. అవి సరిగ్గా అమలైతే పదేండ్లకాలంలో ఎస్సీలు కూడా సమాజంలోని మిగతా వర్గాలతో సమానంగా ఎదుగుతారనే ఒక అంచనాతోనే ఆ నిర్ణయం తీసుకున్నారు. కానీ అవి సరిగ్గా అమలుకాక పోవడం, అరకొరగా అమలైన రిజర్వేషన్లను ప్రతి పదేండ్లకు పొడగిస్తూ వచ్చారు. అయినా వాటిని కేవలం కొన్ని కులాలు మాత్రమే వినియోగించుకోవడం వల్ల మిగతా సమూహాలు తమ హక్కులు, వాటాల కోసం ఉద్యమాల బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**'వర్గీకరణ' దేశవ్యాప్తంగా జరగాలి!!**

వాస్తవం: పుండు ఒక చోట ఉంటే మందు మరో చోట పెట్టమన్నట్టుంది ఈ వాదన. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కలిసున్న తెలంగాణ ప్రాంతం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన డిమాండ్ మొదలైంది. ఈ ప్రాంతంలోనే ఉద్యమం నడిచింది. ప్రత్యేక రాష్ట్రం కల నెరవేరింది. సమస్య ఉన్నచోటే పరిష్కారం అవసరమవుతుంది. అయితే దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ కులాల మధ్య అసమానతలున్నాయి గనుక డిమాండ్ ఉన్నచోట 'వర్గీకరణ' జరగవలసిందే. ఇదే రాజ్యాంగ ధర్మం. రిజర్వేషన్లు ఏ ఒక్కరిసొత్తు కాదు. రాజ్యాంగ ఫలాలు ఉద్దేశించబడిన వర్గాలు సమానంగా పంచుకోలేనప్పుడు వాటి అమలుతీరు వల్ల అంతరాలకూ, అంత:కలహాలకూ దారి తీస్తుంది. దాని వల్ల రాజ్యాంగం అపహాస్యానికి గురవుతుంది. రాజ్యాంగం అమలైన 75 ఏళ్లల్లో ఉన్నత వర్గాలు సైతం రిజర్వేషన్లు కావాలని రోడ్డెక్కినప్పుడు 'ఈడబ్ల్యూఎస్' రిజర్వేషన్లు కల్పించారు. మరి రిజర్వేషన్ల జాబితాలో ఉండి అంటరానితనం, అసమనాతలు ఎదుర్కొంటున్న ఎస్సీ కులాలు దేశంలో ఏ రాష్ట్రంలో ఉన్నా జనాభా దామాషా పద్ధతిలో అవకాశాలు కల్పించాలి.

ఎస్సీలంతా ఒకే గ్రూపు. కాబట్టి వీరిని వేరు చేయవద్దు

వాస్తవం: ఇది ఒక అందమైన మోసపూరితమైన స్టేట్మెంట్. అసలు దళితులను వేరు చేయడానికి కలిసున్నదెప్పుడు? నిచ్చనమెట్ల కులవ్యవస్థలో ఏ రెండు కులాలూ ఒక్కటి కావు. సంస్కృతి, సంప్రదాయలు, వృత్తి, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను బట్టి చూసినా దళితులు నాడు, నేడు, ఎప్పుడూ ఒకటిగా లేరు. ఏ కులం అస్థిత్వం దానిదే. అందువల్ల ఎస్సీలు హోమోజీనియస్ ఎంతమాత్రం కాదు. అవి హెటిరోజీనియస్-విభిన్నజాతుల సమాహారం. మిగతా గ్రూపుల్లోని కులాల మధ్య కంచం పొత్తు, మంచం పొత్తు లేనట్టే ఎస్సీల్లోని ఏ రెండు కులాలు కలిసి భోజనాలు చేయవు. ఒకరింటికి ఒకరు పిల్లనిచ్చి వివాహ సంబంధాలు ఏర్పరచుకోవు. 'వర్గీకరణ' అనేది ఉమ్మడి రిజర్వేషన్లను 59 కులాలు కలిసుండే పంచుకునే విధానం. దీని వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లా భౌగోళికంగా విడిపోయేదేమీ ఉండదు. కుటుంబంలోని ఉమ్మడి ఆస్తిని నలుగురు అన్నదమ్ములు సమానంగా పంచుకోవడం వల్ల భూమి బద్ధలవ్వదు. ఆకాశానికి చిల్లులూ పడవు!

**ఎస్సీ రిజర్వేషన్లను మాలల కంటే మాదిగలే అధికంగా అనుభవించారు!!**

వాస్తవం: ఒకవేళ మాదిగలు రిజర్వేషన్లు పెద్ద మొత్తంలో అనుభవించి ఉంటే మాలలూ, ఇతర కులాలకూ అన్యాయం జరిగినట్లే కదా! ఆ లెక్కన చూసుకున్నా రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి. ఈ 'వర్గీకరణ'తోనే అసమానతలు తగ్గేందుకు బాటలు పడతాయి. 1965లో భారత ప్రభుత్వం నియమించిన బీఎన్ లోకూర్ కమిషన్ చెప్పినట్టుగా మాలలను రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించడంగానీ, కొంతకాలం రిజర్వేషన్లను నిలిపి వేయడంగానీ జరగదు. మాలలకూ జనాభా దామాషా ప్రకారం మిగతాకులాలతోపాటు రిజర్వేషన్ల పంపకం ఉంటుంది.

**రిజర్వేషన్లను మాదిగలు అసలే అనుభవించలేదా?**

**వాస్తవం:** రిజర్వేషన్లు అమలైన కాలం నుంచి మాదిగలతోపాటు మాలలు, ఇతర కులాలు అనుభవించాయి. కులవృత్తి, సామాజిక, భౌగోళిక పరిస్థితుల కారణంగా ఆ ఫలాలు అనుభవించడంలో హెచ్చు తగ్గులు న్నాయి. మాల,మాదిగ కులాల్లోని కొన్ని కుటుంబాలు ఒకస్థాయికి మించి 'వారసత్వం'గా అనుభవించాయి. ఇప్పటికీ అనుభవిస్తూనే ఉన్నాయి. అలాంటివారికి రిజర్వేషన్ల ఫలాలు తక్షణం నిలిపివేయాలి. లేదా క్రీమీలేయర్ పద్ధతిని వర్తింపజేయాలి.

***వర్గీకరణ' వల్ల కేవలం మాదిగలే లబ్ధిపొందుతారు!!**

వాస్తవం: ఇది అబద్ధపు ప్రచారం మాత్రమే. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ల 'వర్గీకరణ' జరిగితే అత్యంత వెనుకబడిన కులం మొదటగా లబ్దిపొందుతుంది. ఆ తర్వాతి స్థానంలో ఉన్న వెనుకబడిన కులం తర్వాతి స్థానంలో లబ్దిపొందుతుంది. ఈ లెక్కన 59 కులాల్లో ఏ కులానికీ నష్టం జరగదు. ఒక్కమాటలో చెప్పాలంటే ఏ కులం జనాభా ఎంతో ఆ కులం అంతే రిజర్వేషన్లు అనుభవిస్తుంది. ఎవరి వాటాలు వారు పొందినప్పుడు అసమానతలు తగ్గి ఐక్యంగా ఉండేందుకు మార్గం ఏర్పడుతుంది. ఇప్పటిదాకా రిజర్వేషన్లను 'సంతృప్తికరం'గా వినియోగించుకున్న కుటుంబాలతో పేదలైన మాల,మాదిగలతోపాటు ఇతర కులాలు పోటీ పడలేవు కాబట్టి ఇందుకోసం ఎస్సీలను ఎ.బి.సి.డి.ఇ లుగా వర్గీకరించాలి. ఇ గ్రూపులో క్రీమీలేయర్ వర్గాన్ని చేర్చి ఒకశాతం రిజర్వేషన్ మాత్రమే కల్పించాలి. పేదిరికం జనాభా దామాషా ప్రకారం మిగిలిన ఎస్సీలను ఎ.బి.సి.డి గ్రూపులలో చేర్చాలి.

**జోన్ల వారీగా లేదా జిల్లాల వారీగా 'వర్గకరణ' వల్ల మేలు!!**

**వాస్తవం:** రిజర్వేషన్ల సమ పంపిణీకి జోన్లవారీగా లేదా జిల్లాల వారీగా 'వర్గీకరణ' విధానం దోహదపడుతుంది. టీచర్ల కొలువులు, విద్యాసంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ అధికంగా జిల్లాల వారీగానే జరుగుతుంది కాబట్టి ఆ ప్రకారం 'వర్గీకరణ'ను అమలు చేయడం సమంజసం. ఏ కులం జనాభా ఎక్కువగా ఉండి, ఇప్పటి వరకు రిజర్వేషన్లను అనుభవించలేదో ఈ విధానంలో నష్టపోకుండా ఉండే అవకాశముంది. 2011 జనాభా లెక్కలు లేదా 2014లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాల వారీగా 'వర్గీకరణ' చేపడితే అందరికీ మేలు జరుగుతుంది.

**వర్గీకరణ' వల్ల దళితుల ఐక్యత దెబ్బతింటోంది!!**

వాస్తవం: అసమానతలున్న చోట ఐక్యత ఎప్పటికీ సాధ్యం కాదు. 'వర్గీకరణ' లేకపోవడమే విభజనకు దారి తీస్తుంది. ఎస్సీ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం 2000 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'ఏబీసీడీ'లు అమలైన కాలంలో వెనుకబడ్డ దళితులు అప్పటికే రిజర్వేషన్ల వల్ల ముందున్న దళితులతో పోటీ పడేందుకు ప్రయత్నం జరిగింది. ఆ కాలంలోనే దండోరా నాయకత్వం దళితుల ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం ఉద్యమించింది. వెనుకబడిన తరగతు (బీసీలు)లల్లో రిజర్వేషన్ల వర్గీకరణ అమలవుతోంది. ఈ వర్గీకరణ వల్ల బీసీల నడుమ ఏనాడు ఘర్షణ చోటు చేసుకోలేదు. పైగా బీసీలల్లో రాజ్యాధికారం ఉమ్మడిగా కోసం పోరాడాలనే కాంక్ష పెరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల 'వర్గీకరణ' జరిగాక జరిగేది కూడా ఇదే!

**'వర్గీకరణ' ఉద్యమం వల్ల ఉమ్మడి ఆశయమైన రాజ్యాధికారం మరుగున పడుతుంది**

వాస్తవం: 'వర్గీకరణ' ఉద్యమం వల్ల అంటరానిజాతుల్లోనే అంటరానివారుగా నలిగిపోయిన మాదిగలతోపాటు చిందు, డక్కలి, మాస్టిన్, రెల్లి వంటి అనేక కులాలు ఉనికిలోకి వచ్చి తమ అస్థిత్వం కోసం పోరాడుతున్నాయి. 'వర్గీకరణ' ఉద్యమం వల్లనే ఎస్సీల్లోని అన్ని కులాల్లో సామాజికన్యాయం, ఆత్మగౌరవం, రాజకీయ చైతన్యాలు పెరిగాయి. ఉన్న అవకాశాలే పంచుకోలేనప్పుడు 'రాజ్యాధికార' వాదన హాస్యాస్పదం. 'వర్గీకరణ'ను అడ్డుకోవడం వల్లనే 'రాజ్యాధికారం' ఆలస్యమవుతుంది! ప్రభుత్వ రంగంలో నియామకాలే తగ్గిపోయి ఉన్నదంతా ప్రైవేటుపరమవుతుంటే ఇంకా రిజర్వేషన్ల 'వర్గీకరణ' కోసం ఉద్యమించడం వృథా ప్రయాస

వాస్తవం: ఉన్నదంతా ప్రైవేటుపరమవుతుంటే ఆధిపత్య కులాల్లోని పేదలు ప్రభుత్వ రంగంలో చేపట్టే నియామకాల్లో 'ఈడబ్ల్యూఎస్' పేరిట రిజర్వేషన్లను ఎందుకు పొందారు? తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటైన, ఏర్పాటవుతున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, దేశవ్యాప్తంగా వెలుస్తున్న యూనివర్సిటీలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల మాటేమిటి? అంటే జనాభాకు తగ్గట్టుకు ప్రభుత్వ సంస్థలు, కొలువులు, కోర్సులు వస్తూనే ఉన్నాయి. వాటిల్లో రిజర్వేషన్లు అమలవుతూనే ఉన్నాయి. ఒకవేళ ప్రభుత్వరంగ సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గుతున్నాయని అనుకుంటే ఆ తగ్గుతున్న వాటిని ఇంతకు ముందు అనుభవించిన వారే అనుభవించాలా? ఉన్న అరకొర వాటినే ఉమ్మడిగా అనుభవించలేనప్పుడు రేప్పొద్దున ప్రైవేటురంగంలో రిజర్వేషన్లు అమలైతే మళ్లీ వాటిని ఎవరు ఛేజిక్కించుకుంటారు? కలిసుండి పంచుకుంటేనే ప్రభుత్వం రిజర్వేషన్లను జనాభాకు తగ్గట్టుగా పెంచమని కొట్లాడొచ్చు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు సాధించుకోవడానికి ఐక్య కార్యాచరణను రూపొందించుకోవచ్చు.

**బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానానికి 'వర్గీకరణ' వ్యతిరేకం**

వాస్తవం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానానికి లోబడే రిజర్వేషన్ల సమ పంపిణీ అయిన 'వర్గీకరణ' డిమాండ్ కొనసాగుతున్నది. అప్పటిదాకా ఎస్సీలంతా ఒక్కటే అనుకున్న సమాజానికి, ప్రభుత్వాలకు దళితుల్లో దళితులున్నారని దండోరా ఉద్యమం మొదలయ్యాకే తెలిసొచ్చింది. నాడు అంబేడ్కర్ సాధించిపెట్టిన రిజర్వేషన్లను అందరికీ సమపంపిణీ చేయాలనే ఎరుకను చర్చకుపెట్టిన 'వర్గీకరణ' ఉద్యమం అంబేడ్కరిజాన్ని మరో మెట్టు ఎక్కించింది. ప్రజాస్వామ్యం అంటేనే సమాన ప్రాతినిధ్యం. విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లోనూ అవకాశాలు జనాభా ప్రతిపాదికన అనుభవించడమే అంబేడ్కర్ ఆలోచనా విధానం. దీనివల్ల ఏ వ్యక్తికీ, ఏ కుటుంబానికీ, ఏ కులానికీ నష్టం ఉండదు. పైగా ఈ సమపంపిణీ వల్ల శతాబ్దాలుగా విడిపోయిన కులాలు, వర్గాలు ఏకమై ఉమ్మడి లక్ష్యమైన రాజ్యాధికార ప్రయాణానికి మార్గం సుగమమవుతుంది!

**తుక్కోజు గణేష్ బాబు**
**జర్నలిస్టు సిద్దిపేట**

